



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 01 ఫిబ్రవరి 2026

పేజీలు 8


● ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రమేష్ మృతదేహంతో ఆందోళన

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగను అతి కిరాతకంగా ట్రాక్టర్‌తో ఢీకొట్టి, రాళ్లతో కొట్టి హత్య చేయడాన్ని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, ప్రజా సంఘాల నాయకులు కలెక్టరేట్‌ను ముట్టడించి రమేష్ మృతదేహంతో ఆందోళన చేపట్టారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం బొంది మడుగుల గ్రామానికి చెందిన రమేష్ మృత దేహాన్ని గాంధీ బొమ్మ వద్ద ఉంచి ధర్నా, రాస్తారోకో చేశారు.

మిగతా 2లో



మృతదేహంతో ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, నాయకులు



మాట్లాడుతున్న ఎమ్మార్పీస్ నాయకుడు

## రమేష్ హత్యను ఖండిస్తూ
# కలెక్టరేట్ ముట్టడి



పోలీసులతో వాగ్వివాదానికి దిగిన నాయకులు

## సున్నిపెంట ఎస్బీఐ బ్యాంకులో
# చిరుత సంచారం



చిరుత సంచరిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా సున్నిపెంట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఆవరణలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. 29న అర్ధరాత్రి బ్యాంకు ప్రాంగణంలో చిరుత తిరుగుతున్న దృశ్యాలు సీసీకెమెరాలోరికార్డయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్య మాల్లో వైరల్‌గా మారింది. వరుసగా రెండు రోజులు చిరుత రావడంతో స్థాని కులు భయాందోళన చెందుతున్నారు. ప్రజలు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

**తప్పించుకున్న వాచ్ మేన్ :** చిరుత బ్యాంకు వెనక నుంచి ప్రాంగణంలోకి ప్రవేశించి ముందు వైపునకు వస్తుండగా నైట్ విజన్ కెమెరా ఉండటంతో కెమెరా నుంచి వెలుతురు రావడంతో పక్కనే ఉన్న ఏటీఎం బయట విధులు నిర్వహిస్తున్న వాచ్మెన్ గమనించాడు. ఒక్కసారిగా చిరుతను చూసి భయాందోళనతో ఏటీఎంలోనికి వెళ్లి తలుపు వేసుకొని ప్రాణాలను కాపాడుకున్నట్లు తెలిసింది.

## అంబటి ఆంబోతు
# రాంబాబు

ధ్వజమెత్తిన మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్



మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆంబోతు రాంబాబులా వ్యవహరిస్తున్నారని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. నంద్యాలలో శనివారం సాయంత్రం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబటి వ్యాఖ్యలు క్షమించరానివన్నారు. సంఘ విద్రోహ శక్తిలా రాంబాబు వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. అంబటి వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ సీరియస్‌గా తీసుకుంది. అందులో భాగంగా మంత్రి ఫరూక్ అంబటిపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రిపై దుర్మార్గపు అసభ్యపదజాలంతో మాట్లాడిన అంబటి రాంబాబుపై

మిగతా 2లో

## ఎక్కడా లేని విధంగా ఏపీలో
# పెన్షన్లు అందిస్తున్నాం

- నెయ్యిని కల్తీ చేసినందుకే వైసీపీ నేతలు వాదనలకు దిగారు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్
- 52వ వార్డులో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి టీజీ.భరత్

2లో



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న మంత్రి టీజీ భరత్

## పేద ప్రజలకు
# ఎన్‌టీఆర్ పెన్షన్ ..భరోసా

- గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు
- మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్



పెన్షన్లను పంపిణీ చేస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వివిధ రకాల పెన్షన్లను పెద్ద ఎత్తున పంపిణీ చేస్తోందని రాష్ట్ర

మిగతా 2లో

## గంజాయి అక్రమ రవాణా
# గుట్టు రట్టు

■ 5 మంది అరెస్టు.. 6 కిలోల గంజాయి స్వాధీనం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని సిరివెళ్ల మండలంలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు మెరుపు దాడి చేసి

మిగతా 2లో




ముద్దాయిలను చూపుతూ వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ప్రమోద్

# అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఉత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కైలాస ద్వారం,హాటకేశ్వరం, ఫాలధార–పంచధార ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా కాలిబాటలో వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అవసరమైన

మిగతా 2లో

- శ్రీశైలం దేవస్థానం ఛైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు
- కైలాస ద్వారం వద్ద ఏర్పాట్లు పరిశీలన
- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం



కైలాస ద్వారం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్, ఈవో

# కుట్ర రాజకీయాలను తిప్పికొట్టండి..మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్ర రాజకీయాలకు ఇక నుంచైనా స్వస్తి పలకాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.మండల పరిధిలోని కర్లకుంట గ్రామంలో శ్రీతిరుమలరాయుడు ఆలయ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి కూటమి ప్రభుత్వ నాయకులకు సత్‌బుద్ధి ప్రసాదించాలని ఆమె కాంక్షించారు.ఈ సందర్భంగా కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రింకోర్టులో తిరుమల లడ్డూకు సంబంధించి సుధీర్ఘ విచారణ అనంతరం ఎలాంటి జంతువుల కొవ్వు కలపలేదని తుది తీర్పు వచ్చినప్పటికి కూటమి నాయకులు తీర్పును వక్రీకరిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు.నిజాలను వక్రీకరిస్తూ..ప్రజలలో అపోహలు సృష్టించేందుకే ఈ దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని ఆమె మండిపడ్డారు.కొట్లాది మంది హిందూవుల ఆరాధ్య దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రతను రాజకీయ లాభాల కోసం పన్నిన కుట్రగా ఆమె పెర్కొన్నారు.ఎన్ని కుట్రలు పన్నినా ఎన్ని అక్రమ రాజకీయాలకు పాల్పడిన ఎప్పటికైనా నిజాలే



బహిర్గతమవుతాయని ఆమె అన్నారు.ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలను దిప్పికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.దిగజారిన రాజకీయాలకు పాల్పడుతున్న వారిని ప్రజలు గమనిస్తునే ఉంటారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి,పార్టీ నాయకులు అమకతాడు బాలు,ఆర్,కృష్ణారెడ్డి, అడ్వోకేట్ మధుసూదన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి,బి,మధు, శివన్న,మల్లి, వెంకటేష్, గురుస్వామి,రమేష్‌నాయుడు,ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరు మండల టిడిపి కన్వీనర్ రేసులో ముగ్గురు

**-మండల టిడిపి కన్వీనర్ పదవీ ఎవరిని వరించేనో..?**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రేసులో ముగ్గురు వ్యక్తులు అందులో పెద్దకడుబూరు గ్రామానికి చెందిన నల్లమల విజయ్ కుమార్. దిట్టికాటి మల్లికార్జున. బసలదొడ్డి గ్రామానికి చెందిన గవిగట్టు మల్లికార్జున రేసులో ఉన్నప్పటికీ వీరిముగ్గురిలో అధ్యక్షు పదవి ఎవరికి వరిస్తోందోనని మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ముక్త కంఠంతోఎదురు చూస్తున్నారు. మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని కౌతాళం. పెద్దకడబూరు. కోస్గి మంత్రాలయం మండలాలు ఉన్నాయి. కోస్గి. కౌతాళం మండలాలు టిడిపి కన్వీనర్లుగా బిసి వర్గానికి చెందినవారికి పార్టీ అధిష్టానం పద వులు




కట్టపెట్టిందని అలాగునే మంత్రాలయ మండలానికి రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించినట్లు సమాచారం. అధేవిధంగా పెద్దకడుబూరు మండలం టిడిపి కన్వీనర్‌గా బిసి వర్గానికి ఇటీవల అధ్యక్ష పదవులు కట్టపెట్టిందని టిడిపి పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే పెద్దకడుబూరు మండల టిడిపి కన్వీనర్ గా సుమారుగా టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు రెడ్లు.బిసివర్గాలవారికే పదవులు కేటాయించడం జరిగిందనిఅయితే ఆనాటి నుండి నేటి వరకు మండల టిడిపి




అధ్యక్ష పదవి ఎస్సీలకు తెలుగు దేశం పార్టీ కేటాయించిన దాఖలాలు లేవని ఆయాగ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు అంటున్నారు.నల్లమల విజయ్‌కుమార్ మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి. ఎమ్మిగనూర్ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ముఖ్య అనుచరు డుగా ఉంటూ టిడిపి పార్టీలో చురుకైన కార్యకర్తాగా ఉంటూ పార్టీ కోసం అవిరాళంగా పోరా డిన వ్యక్తిగా మండలంలో మంచి గుర్తుంపు ఉందని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. దిట్టికాటి




మల్లికార్జున కూడా టిడిపిలో చురుకైన కార్యకర్త పనిచేస్తూ రాష్ట్ర టిడిపి రైతు విభాగం అధికార ప్రతినిధి నరవరమా కాంత రెడ్డి ముఖ్య అనుచరుడుగా ఉంటూ పార్టీ కోసం తీవ్ర కృషిచేస్తున్నాడు. గవిగట్టు మల్లికార్జున కూడా పార్టీలో క్రియాశీల కంగాపాల్గోంటుఈయన కూడా పార్టీ చేపడుతున్న కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఏదేమైనా టిడిపి పార్టీ హైకామాండ్ వీరి ముగ్గురులో పెద్దకడుబూరు మండల టిడిపి అధ్యక్షులుగా ఎవరిని ఎంపిక చేస్తోందో వేచి చూడాలి మరి..

# కల్తీ నెయ్యి పేరుతో కూటమి నేతల విషప్రచారం

**కూటమి ప్రభుత్వం ప్రజలకు క్షమాపణలు చెప్పాలి**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహాపుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపి భక్తులకు పంపిణీ చేశారంటూ కూటమి నాయకులు విషపు ప్రచారం చేశారని, అందుకు రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం, నాయకులు ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ప్యాపిలి మండల వైయస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వరరెడ్డి, ఏపిఐఐసి మాజీ


పూజా కార్యక్రమంలో పాల్గొన్న మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు

డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్వామి వారి లడ్డులో ఎటువంటి జంతువుల కొవ్వు కలపలేదని సీబిఐ సమర్పించిన నివేదికలు అందుకు నిదర్శనమన్నారు. అందుకు పాపపరిహారంలో భాగంగా వైయస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిల ఆదేశాలనుసారం శనివారం ప్యాపిలిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పోతురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బోరా మల్లికార్జునరెడ్డి, రాజా మురళీకృష్ణ, బోరెడ్డి రామచంద్రారెడ్డి, పోతిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బోరెడ్డి రఘు, బోరెడ్డి కృష్ణారెడ్డి, కొండయ్య, జింకల అంజి, మస్తాన్‌వలి, బషీర్, శ్రీనివాస్‌రెడ్డి, రంగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోరాహోరీగా బండలాగుడు, గుండు ఎత్తు పోటీలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామ కొండల్లో వెలసిన శ్రీకాశిరెడ్డినాయన, కోటపేట ఆంజనేయ స్వామిల ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన న్యూకేటగిరి వృషభాల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ పోటీలను ప్రథమ బహుమతి దాత డోన్ గురుదత్త ఫర్టిలైజర్స్ యజమాని జి.రాజశేఖర్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.

**పోటీల వివరాలు...విజేతలు :** 1వ బహుమతి తెలంగాణ, నాగర్‌కర్నూలు అంగాల రాయవరం రామచంద్రారెడ్డి వృషభాలు రూ.40వేలు, 2వ బహుమతి అనంతపురం, నారాయణపురం షేక్ మొహమ్మద్‌ఫరీద్ వృషభాలు రూ.30వేలు, 3వ బహుమతి నంద్యాల, సంజామల కానాల గుండం చెన్నారెడ్డి వృషభాలు20వేలు, 4వ బహుమతి నంద్యాల, బిల్లాలపురం భూమా గోవర్ధనరెడ్డి బీవికెర్ బుల్స్ రూ.15వేలు, 5వ బహుమతి కర్నూలు కొత్తపల్లె దుబ్బన్న వృషభాలు రూ.10వేలు, 6వ బహుమతి బేతంచెర్ల బుగ్గన రామ్మోహన్‌రెడ్డి, కొత్తపల్లె దుబ్బన్న వృషభాలు సంయుక్తంగా రూ.7వేలు, 7వ బహుమతి గంజిగుట్టపల్లె మాధవరెడ్డి, నాగసముద్రం జయరాంరెడ్డి వృషభాలు సంయుక్తంగా రూ.5వేలు, 8వ బహుమతి రాయవరం ధనుష్‌రెడ్డి వృషభాలు రూ.3వేలు కైవసం చేసుకున్నాయి. గుండు ఎత్తు పందెం : గుండు ఎత్తు పందెంలో గోసానిపల్లెకు చెందిన అర్జున్ తన ప్రతిభ చాటి, మూడు దఫాలు 12 మనుముల గుండును ఎత్తి పడేసి 2 తులాల వెండి పతకాన్ని గెలుచుకున్నాడు.

# వసుధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చేయూత

**– టంగుటూరి చేతులమీదుగా చెక్కుల పంపిణీ**

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** వసుధా ఫౌండేషన్ ఛైర్మెన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అద్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న 5మందికి రూ.37000 రూపాయలు అందించడం జరిగింది. గత 15


**చెక్కులను అందజేస్తున్న దృశ్యం**

సంవత్సరాలుగా మంతెన వెంకట రామరాజు ఎంతో మందికి పుస్తకాలు, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ వసుధా ఫౌండేషన్ సంస్థ పేదవారికి ఒక కల్ప వృక్షం లాంటిదని ఈ సంస్థ వలన ఎంతో మంది సహాయం పొందుతున్నారని అన్నారు. అలాగే గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సహాయాన్ని టంగుటూరు శీనయ్య కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా వసుధా ఫౌండేషన్ తరపున పేదలకు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన భాస్కర్, టీచర్ నాగరాజు, జోలాపురం హరీష్, మద్దిలేటి, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం పై అవగాహన అవసరం


**మాట్లాడుతున్న తహసీల్దార్ రాజేశ్వరి**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి ఎస్సీఎస్టీ చట్టాల పై అవగాహన ఎంతో అవసరం అని తహసీల్దార్ రాజేశ్వరి అన్నారు. శనివారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీలో ఎస్సీ ఎస్టీ కేసులు, అట్రాసిటీ చట్టాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ జస్టీస్ పున్నయ్య కమీషన్ సిఫారస్‌ల మేరకు సమాజంలో సాంఘి క దురాచారాలు, రూపుమాపడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 17 ప్రకారం అంటరాని తనం నిషేధించడం జరిగిందన్నారు. జోగిని వ్యవస్థ నిర్మూలించడం, బానిసత్వం వెట్టిచాకిరి నిషేదం అంటరాని తనం నిర్మూలన అందరు సాధించాలని కోరారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే కార్యక్రమాల్ని ఎటువంటి వివక్షత చూపినా వారు చట్టం ముందు శిక్షకు గురవుతారని తెలిపారు. ఎస్సీ చట్టాల పై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హస్టల్ వార్డెన్ శిరిషా, ఆర్ ఐ రామయ్య, పీసీ దేవరాజు, వీఆర్వో నారాయణ, గ్రామ సేవకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలపై టీడీపీ నేతల ఆగ్రహం

**పాములపాడు మేజర్ న్యూస్:** మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడుపై దుర్భాషలాడడం తగదని, ప్రజలకు మేలు చేసే నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని టీడీపీ నాయకుడు ఇజమల్ల మధుకృష్ణ అన్నారు. తిరుపతి అంశాన్ని కప్పిపుచ్చేందుకే అంబటి రాంబాబు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు హుందాగా ప్రవర్తించి, పరుష వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. ఇలాంటి దూషణాత్మక పదజాలం వాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.



# అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్

**పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి ఫరూక్**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** చదరంగం క్రీడ పట్ల ఇటీవల బాలల్లో ఆసక్తి, ప్రాచుర్యం పెరిగిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21, 22 తేదీల్లో నిర్వహించనున్న 'అంతర్జాతీయ ఫిడే



రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్' గోడపత్రికలను శనివారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నంద్యాలలో తొలిసారిగా అంతర్జాతీయస్థాయి రేటింగ్‌టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలో చదరంగం అభివృద్ధికి అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

# దాడి చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్‌మాదిగ**



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** బొందిమడుగుల రమేష్ మాదిగపై దాడిచేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ తుగ్గలి మండలం, బొందిమడుగుల గ్రామంలో వాకింగ్‌కు వెళ్ళిన సమయంలో ఆధిపత్య కులాలు కాపుకాసి ట్రాక్టర్‌తో ఢీ కొట్టి ఇనుపరాడులతో దాడిచేయడం ఇది కేవలం ఆధిపత్య కులాల వారి వర్గపోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున నిందితులను కఠినంగా శిక్షించే వరకు ఏపి ఎమ్మార్పిఎస్ తరపున పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు కిరణ్, టైలర్ రాముడు, ప్రకాష్, వినోద్, ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌరు



**గడివేముల మేజర్ న్యూస్:** గడివేముల మండల కేంద్రంలో శనివారం నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి స్వయంగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో పెన్షన్ దారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టారని ఆమె అన్నారు. వృద్ధులు వికలాంగులు, వితంతువులు అనారోగ్యం బారిన పడిన అభాగ్యులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సహాయం వల్ల నెలవారి ఆరోగ్య వైద్య ఖర్చులతో పాటు కొన్ని పేద కుటుంబాలు సైతం వృద్ధులపై విసుగు చెందకుండా ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. అభాగ్యుల సంక్షేమం కోసం ఏకకాలంలోనే పెంచిన పెన్షన్ను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని గౌరు చరితారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, దేశం నరేంద్ర రెడ్డి, దేశం రమణారెడ్డి, వంగాల మురళీమోహన్ రెడ్డి, ఎస్ ఏ రఫిక్, టిడిపి సీనియర్ నాయకులు బిడుదురి సీతారామిరెడ్డి, జనసేన నాయకులు ధరణి చంద్రమోహన్, సుర నాగేశ్వర్ రెడ్డి, మహమ్మద్ రఫి, సిరిపిరెడ్డి పుల్లారెడ్డి, టిడిపి కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూత్రపిండాల రోగికి ఆసరా అవుతున్న పింఛన్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనలో రెండు కిడ్నీలు దెబ్బ తినడంతో ఉపాధి కోల్పోయి డయాలసిస్ కు నానా ఇబ్బందిపడుతున్న బోయ గోవిందుకు ప్రభుత్వం ఇచ్చే రూ.10,000 పింఛన్ ఎంతో ఉపయోగం పడుతుంది. పుట్టపాశం గ్రామనికి చెందిన బోయ గోవిందు బోలోరో వాహనం నడుపుతూ జీవనం సాగించే వాడు ఈయనకు భార్య కూమురుడు ఉన్నారు. అయితే గత రెండళ్ల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గోవిందుకు రెండు కిడ్నీలు చెడిపోయాయి. వాటిని ప్రతి వారం డయాలసిస్ చేయించాలి. అయితే భార్యకు వచ్చే కూలీ డబ్బులతో కుటుంబం గడవడం కష్టంగా మారింది. అయితే టీడీపీ ప్రభుత్వం ఈ నెల గోవిందుకు పింఛన్ కింద రూ.10,000 మంజూరు చేసింది. దీంతో 7 డయాలసిస్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని గోవిందు తెలుపుతున్నాడు. సీఎం చంద్రబాబుకు తన జీవిత కాలం రుణపడి ఉంటానని తెలిపారు.పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీడీపీ కాలువ సంఘం అధ్యక్షుడు బడేసా, సీఎం హనుమంతు, టీడీపీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



రోగికి పింఛన్ అందజేస్తున్న టీడీపీ నాయకులు

## నెరవాటి పాఠశాలలో అట్టహాసంగా 'యూఫోరియా-2కె26'



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో శనివారంనిర్వహించిన'యూఫోరియా-2కె26'సాంస్కృతిక వేడుకలు కన్నుల పండువగా సాగాయి.చిన్నారులుతమర్యాంప్‌వాక్‌లు,నృత్యప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, తెదేపా యువ నాయకుడు ఎన్.ఎం.డి ఫయాజ్ మాట్లాడుతూ.. చదువుతో పాటు కళలు, క్రీడల్లో రాణించినప్పుడే విద్యార్థుల వ్యక్తిత్వం వికసిస్తుందని పేర్కొన్నారు. కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్, ఈఎన్‌టి నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తునిర్మాణంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల పాత్ర కీలకమని, క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని సూచించారు. విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ వేడుకపాఠశాలచరిత్రలోఒకమధురజ్ఞాపకమనియాజమాన్యంహర్షంవ్యక్తం చేసింది.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఎంతో భరోసా ఇస్తున్నాయి

◆ టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రాష్ట్రంలోని పేదలకు ఎంతో భరోసాగా నిలుస్తున్నాయని టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆదోని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు బాబుజిపేట, హనుమాన్ నగర్, పెద్దశక్తి గుడి తదితర ప్రాంతాలలోని పలువురు వృద్ధులకు ఆయన పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఉమాపతినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగస్వామి నాయుడు, టీడీపీ యువ నాయకులు మారుతి నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ జిందే శారద, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, అంజనప్ప, నరసింహులు, మాదేవప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బ్రహ్మ, జింద శంకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఉమాపతి నాయుడు.

## పాలు లేకుండా నెయ్యిని సృష్టించిన ఘనత మాజీ సీఎం జగన్‌దే..

- ఆయనకు నోబుల్ బహుమతి ప్రకటించాలి
- దేవుడి శిక్ష నుండి ఎవరు తప్పించుకోలేరు
- ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** పాలు లేకుండా కల్తీ నెయ్యిని సృష్టించిన ఘనత మాజీ సీఎం జగన్ కే దక్కుతుందని, ఆయనకు నోబెల్ బహుమతి ప్రకటించాలని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసా దాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారు ఆ దేవుడి శిక్ష తప్పించు కోలేరన్నారు. వైసీపీ నాయకులు శ్రీ వెంక టేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని పూర్తిగా కల్తీ చేయడం చాలా దురదృష్టక రమన్నారు. 250 కోట్ల రూపాయల దోపిడీ చేసి 20 కోట్ల లడ్డులను పంచి ఆరోగ్యాలు పాడుచేసి, ఇప్పుడు బయటకు వచ్చి ఏమి చేయలేదని వైసిపి నాయకులు చెబుతున్నా రని మండిపడ్డారు. 60 లక్షల కేజీల నెయ్యి ని పాలు లేకుండా కెమికల్ వాడి సృష్టించారన్నారు. కూటమి నాయకుల అబద్ధాలు చెబుతున్నారని వైసీపీ నాయకులు కొత్త ప్రచారాలు మొదలుపెట్టారన్నారు. వైసీపీ చేసిన పాపాలకు తప్పులను ఒప్పుకొని దేవుడికి మొక్కుకుంటున్నారని, బయటికి వచ్చి తప్పుడు మాటలు చెబుతున్నారన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై వైసిపి నేతలు చేయడాన్ని ప్రజలు భక్తులు గమనిస్తున్నారని, దీనికిపూర్తిబాధ్యత వహించి వైసిపి తరఫున మాజీ సీఎంజగన్ క్షమాపణ చెప్పాలన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్, కుర్నీ కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, నాయకులు బందే నవాజ్, సోమల గూడూరు బాషా, తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న శ్రీమహా సుదర్శన, మహా రుద్ర శత చండీ యాగ మహోత్సవం

-పూజలు నిర్వహించిన విజయ డెయిరీ చైర్మన్ ఎస్ వి.జగన్ మోహన్ రెడ్డి, స్వరూప దంపతులు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** గాయత్రీ మాత ఆలయ ఆవరణలో జరుగుతున్న శ్రీమహా సుదర్శన, మహా రుద్ర శత చండి యాగ మహోత్సవ కార్యక్రమాలలో శనివారం విజయ డెయిరీ చైర్మన్ ఎస్ వి.జగన్ మోహన్ రెడ్డి, కౌన్సిలర్ స్వరూప దంపతులు, అహోబిలం పద్మశాలీయ సత్రం అధ్యక్షులు ఎర్ర నాగు పద్మనాభుడులు పాల్గొని పూజలు నిర్వహించారు. వేదపండితులు దక్షిణామూర్తి, పట్టణబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నఈయాగంలో శనివారం మహా సుదర్శన సహిత గణపతి, రుద్ర, సంతాన గోపాలకృష్ణ, విశేష నవగ్రహ హోమములు నిర్వహించారు. సాయంత్రం పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామికి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి.నుండి గాయత్రి మాత ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు.అనంతరం ఆయన భక్తులకు అనుగ్రహభాషణ చేశారు. అహోబిలం ప్రధాన అర్చకులు క్రీడాంబి వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







## చదువు, క్రీడలు విద్యార్థులకు రెండు కళ్ల లాంటివి

ః- ముగిసిన శ్రీలక్ష్మి పాఠశాలల వార్షిక క్రీడా పోటీలు

ః- గెలుపొందిన విద్యార్థులకు పథకాలు, సర్టిఫికేట్లు బహుకరణ

**కర్నూలుజడ్పీ, మేజర్‌న్యూస్ ః** విద్యార్థులకు చదువు, క్రీడలు రెండు కళ్లు లాంటివని, విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో ముందుండాలని శ్రీ లక్ష్మి విద్యా సంస్థల డైరెక్టర్ దీక్షితులు పేర్కొన్నారు. గత మూడు రోజులుగా కర్నూలు ఔట్ డోర్ స్టేడియంలో జరుగుతున్న శ్రీలక్ష్మి విద్యా సంస్థల క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, మెడల్స్ అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శ్రీ లక్ష్మి విద్యాసంస్థల కరస్పాండెంట్ శేషన్న, సెక్రటరీ అరుణశ్రీ, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ విశ్వేశ్వరయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దీక్షితులు మాట్లాడుతూ విద్యార్థి దశలో సెల్ ఫోన్లు, టీవీలకు అలవాటు పడకుండా వ్యాయామం, క్రీడల పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. వ్యాయామం, క్రీడల వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారవుతారన్నారు. అందుకోసమే శ్రీలక్ష్మి విద్యాసంస్థ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. అనంతరం ఆయా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ మెడల్స్, సర్టిఫికెట్లను అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మెడల్స్ అందుకున్న విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

## ప్రశాంతంగా ముగిసిన అవిశ్వాస తీర్మానం

- సభ్యులు ఇచ్చిన నోటీసు ప్రకారంగా అవిశ్వాసం నిర్వహించాం
- ఆర్డీఓ నాగజ్యోతి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రస్తుత ఎంపీపీ సువర్ణమ్మపై వ్యతిరేకంగా 6 మంది ఎంపీటీసీ సభ్యులు ఇచ్చిన నోటీసును ఆస్కారం చేసుకుని శనివారం అవిశ్వాస తీర్మాణం ఎన్నిక నిర్వహించడం జరిగిందని ఆత్మకూరు ఆర్డీఓ, అవిశ్వాస తీర్మాణం ఎన్నికల అధికారిణి నాగజ్యోతి అన్నారు. ప్రస్తుత ఎంపీపీ సువర్ణమ్మపై ఎంపీటీసీ సభ్యులు మిద్దె నీలమ్మ, వెంకటమ్మ, కృపాకర్, సుజాత, రవణమ్మ, సుజాత, నాగమణిలు శుక్రవారం నిర్వహించిన అవిశ్వాస తీర్మాణానికి హాజరై 7 మంది ఎంపీటీసీ సభ్యులు సువర్ణమ్మకు వ్యతిరేకంగా చేతులెత్తి వారి ఓటు వేశారు. 11 మంది సభ్యులు ఉండగా అందులో ఒకరు మరణించారు, మరొకరు రాజీనామా చేశారు. మిగితా 9 మందిలో అవిశ్వాస తీర్మాణానికి 2/3వ వంతు అనగా 6 మంది హాజరుకావాలి. కానీ 7 మంది రావడమే కాకుండా అందరు సువర్ణమ్మకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఈ అవిశ్వాస తీర్మాణం సువర్ణమ్మకు వ్యతిరేకంగా నెగ్గడం జరిగిందని అధికారికంగా తెలియజేస్తున్నామని తెలిపారు. మండల అధ్యక్షురాలిపై అవిశ్వాస తీర్మాణం నెగ్గిందని ఈ ఓటింగ్ ప్రక్రియను కమీషనర్‌కు వెంటనే పంపి త్వరలో తరువాత మండల అధ్యక్షురాలి ఎంపికపై పంచాయతీరాజ్ కమీషన్ ఇచ్చిన సూచనల మేరకు ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఈ అవిశ్వాస తీర్మాణం ప్రశాంత వాతావరణంలో జరిగేలా రూరల్ సిఐ సుబ్రమణ్యం, జూపాడుబంగ్లా ఎస్సై మల్లికార్జునలు గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. అవిశ్వాస తీర్మాణం ప్రక్రియ ప్రశాంతంగా, శాంతియుతంగా ముగిసాయని సిఐ సుబ్రమణ్యం తెలిపారు.




విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ నాగజ్యోతి

# శ్రీవారి లడ్డూపై చంద్రబాబు కల్తీ రాజకీయాలు

- లడ్డూ ప్రసాదం నెయ్యిలో ఎలాంటి జంతు కొవ్వులు కలవలేదని సీబీఐ, ఎన్డీడీబీ నివేదికలు తేల్చాయి
- 'ఒక అబద్ధాన్ని నిజం' అని నమ్మించడానికి కూటమి నాయకులు నానా తంటాలు పడుతున్నారు
- మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలు
- వైసీపీ పార్టీపై కూటమి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం
- జనసేన ఎమ్మెల్యే అశ్లీల భాగోతాన్ని డైవర్షన్ చేయడానికే ఈ కుతంత్రాలు అని విమర్శ



**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోటానుకోట్ల హిందూ భక్తులకు ఎంతో పవిత్రమైన శ్రీవారి లడ్డూపై సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎంపవన్‌కళ్యాణ్‌లు కల్తీ రాజకీయాలకు పాల్పడుతున్నారు' అని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. తిరుమల లడ్డూపై కూటమి నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక ఇంద్రనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కూటమి నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆయన పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ వైసీపీ పార్టీపై ఇన్నాళ్ళు దుష్ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వానికి చెంప చెళ్ళుమనిపించేలా దర్యాప్తు సంస్థలు రిపోర్టులు ఇచ్చాయని వ్యాఖ్యానించారు. అయితే నెయ్యిలో జంతువుల కొవ్వు, ఎలాంటి కల్తీ జరగలేదని ఎన్డీడీబీ, సీబీఐ నివేదికలు నిగ్గుతేల్చినా.. సిగ్గులేకుండా కూటమి నాయకులు వైసీపీ పార్టీపై, వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఇటీవల వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేకే చంద్రబాబు ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. సనాతన ధర్మం పేరు చెప్పి డ్రెస్సులు మార్చుకుంటూ అత్యుత్సాహంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏమాత్రం రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జనసేన పార్టీ ఎమ్మెల్యే అశ్లీల భాగోతాన్ని డైవర్షన్ చేయడానికే తిరుమల లడ్డూపై కల్తీ కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదుకదా, ఒక్క రోడ్డు కూడా వేసింది లేదు. ప్రజా పాలనను గాలికి వదిలేసి 'ఒక అబద్ధాన్ని నిజం' అని నమ్మించడానికి 'చంద్రబాబు అండ్ కో' నానా తంటాలు పడుతున్నారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా వైసీపీ పార్టీపై అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు మానుకుని రాష్ట్ర అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు దృష్టి సారించాలని వారికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సూచించారు. అనంతరం కూటమి ప్రభుత్వ అపచారానికి నిరసనగా వైసీపీ శ్రేణులు 101 టెంకాయలు కొట్టి గుడిమెట్లను పసుపు నీటితో శుద్ధి చేశారు. వైసీపీ సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి, వైస్ చైర్మన్ నర్సింహులు, వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షుడుదేవా,కౌన్సిలర్లు రాజేశ్వరరెడ్డి, బాలాజీ, చలపతి, ఫయాజ్ అహ్మద్, మధుబాబు, గడిగె రామదాసు,పాంపిరెడ్డి, తాయన్న, పరిగెల నారాయణ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు మేలు చేయడమే లక్ష్యం..

**- పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే బీవీ**



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకుమేలు చేయడంలక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక 23వ వార్డులో ఆ వార్డు ఇంచార్జి సోముల గూడూర్ మహబూబ్ బాషాతో పాటు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వికలాంగులకు ఎమ్మెల్యే పింఛను పంపిణీ చేశారు. అనంతరం వార్డులో పర్యటించిన ఆయన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలను వెంటనే వేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్థిక భరోసాగా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వైసీసీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి. సంక్షేమాలను సమతుల్యంగా అమలు చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా పింఛన్ల నగదు అందజేస్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, కుర్నీ కార్పొరేషన్ చైర్మన్ కామార్తి మిన్నప్ప, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పట్టణ టీడీపీ నాయకులు బుగిడే నాగరాజ, గట్టు అల్తాఫ్, బందే నవాజ్, మద్దిలేటి, నవీన్ కుమార్, మహేంద్ర, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్రగొట్టు (కొండ) ల్లో చిరుత సంచారం

**భయం.. భయంతో పరుగులు తీసిన యువరైతు**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామానికి సమీపంలో ఉన్న నర్రగొట్టు (కొండ)ల దిగువున ఉన్న పంట పోలాల్లో అదేగ్రామానికి చెందిన కొందరు రైతులు మిరప. వేరుశెనగ. మక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. అయితే అదేగ్రామానికి చెందిన ప్రశాంతి. భాస్కర్. అనే యువ రైతులు శనివారం సాయంత్రం నాలుగు గంటల వరకు పంటపోలం పనుల్లో నిమగ్నం కాగా నర్రగొట్టు గొట్టు కొండ నుంచి కిందకు దిగితున్న చిరుతను చూచి ఆ యువ రైతులిద్దరు భయం ..భయంతో ఇంటికి పరుగులు తీస్తూ చిరుతను సంచరిస్తున్న విషయాన్ని అటు కుటుంబ సభ్యులకు.ఇటు గ్రామస్తులకు తెలియ జేశారు.దీంతో ఆరైతులు తమ పంట పోలాలకు వెళ్ళాలన్న జంకుతున్నాట్లు వారు తెలిపారు.

# 122 కిలోల గంజాయి ధ్వంసం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో స్వాధీనం చేసుకున్న 122.498 కిలోల గంజాయిని పోలీసు అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారు. ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ పర్యవేక్షణలో జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యంత్రంలో గంజాయిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన కమిటి ఆధ్వర్యంలో 11 పోలీసు స్టేషన్‌లలో



గంజాయిని ధ్వంసం చేస్తున్న పోలీసులు

నమోదైన 36 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయి నిబంధనల ప్రకారం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ ప్రకియను డిడిసి కమిటి సభ్యులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఎక్సైజ్ శాఖ అధికారులు పర్యవేక్షించారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగందర్ బాబు, డిఎస్పీ ప్రమోద్, డిసిఆర్‌బి ఎన్‌స్పెక్టర్ మురళీధర్ రెడ్డి, ఆయా పోలీసు స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు, గడివేముల తహశీల్దార్, విఆర్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నివారణకు పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# శ్రీకామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని శ్రీకామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వర స్వామి హుండీ లెక్కింపును శనివారం దేవాదాయశాఖ అధికారులు రమేష్, ఈఓ రామాంజినేయుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 జూలై 22వ తేది నుండి నేటి వరకు హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. రూ.1,45,448లు నగదు వచ్చినట్లు తెలిపారు. నగదును వెల్దుర్తి స్టేట్ బ్యాంకులో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, ఆలయ అధికారి మద్దిలేటి, అర్చకులు సురేంద్రశర్మ, ఫణిశర్మలు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహాలు ప్రతిష్ఠ

**– కొనసాగుతున్న శాంతాశ్రమ ఉత్సవాలు**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీసిద్దారూఢ ఆశ్రమంలో కన్నుల పండుగగా విగ్రహాలు ప్రతిష్ట చేపట్టారు. ఈసందర్భంగా ఉదయం తెల్లవారు జాము నుండి శివలింగంకు, సీతారాములకు, కలశ ప్రతిష్టలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్టను ఇప్పగిరి మఠాదిపతులు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. శివలింగం, సీతారాములు విగ్రహాలను వేదమంత్రాలతో దేవాలయంలో ప్రతిష్టించారు. ఆలయ శిఖరంపై కలశ ప్రతిష్టాపనను చేపట్టడం జరిగింది. శాంతాశ్రమంలో జరిగే



శివలింగంను ప్రతిష్టించిన భక్తులు

ఉత్సవాలు రెండురోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పీఠాధిపతులు పాల్గొని ఆధ్యాత్మికతపై సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో



సీతారాముల విగ్రహాలు ప్రతిష్టాపన

శాంతాశ్రమ ట్రస్ట్ సభ్యులు కుమార్‌దొర, పత్రాల నరింహులు, అయ్యన్నగౌడు, పూజారి మూర్తిగౌడు, కిష్టప్ప, తిరుమల, వీరారెడ్డి, తిమ్మప్ప, వెంకటరెడ్డి, శంకర్, లక్ష్మి, నారాయణ, మాధవరెడ్డి పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్.. పెన్షన్ దారుల జీవితానికి భరోసా

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** పెన్షన్‌దారుల ముఖలో ఆనందం నిప్పి భరోసా నిచ్చేదే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు.శనివారం మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ దారులకు పెన్షన్ అందించారు.ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామానికి చేరుకొన్న ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్, ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రాంమోహన రెడ్డి కార్యకర్తలతో కలసి ఘన స్వాగతం పలికారు.అనంతరం వృద్దులకు,వితంతులకు, దివ్యాంగులకు ఇంటీంటికి వెళ్లి పెన్షన్ అందించారు.పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కృచేస్తున్నాడని, ఒకటో తారీకు కంటే ముందుగా పెన్షన్ అందిస్తూ పెన్షన్ దారుల ముఖంలో చిరునవ్వు చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు.తదనంతరం పాఠశాలను సందర్శించి వందారోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై ఉపాధ్యాయులను అడిగి తెలుకున్నారు.విద్యార్థుల చక్కగా చదుకోవాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అందుకు ఉపాధ్యాయులు ప్రణాళికతో సిద్ధం చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓమహేశ్వరి,ఏఓశ్రీనివాసులు,పిఎస్ వెంకటేశ్వర్లు,సచివాలయం సిబ్బంది,టీడీపీ మండల కన్వినర్ చంద్రశేఖర్,సోసైటీచైర్మన్ తిమ్మప్ప,బెళగల్‌ఎంపీటీసీ ఈరన్న గౌడ్,అమర్నాథ్, ధనుంజయ్,భీమన్న,నాగరాజు, వెంకటేష్,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే కోట్ల



**డోన్, మేజర్‌న్యూస్:** మిషన్ ద్రోణాచార్య కార్యక్రమంలో భాగంగా శనివారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పట్టణంలోని 31వ వార్డు, ఇందిరానగర్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే కోట్ల ఆదేశించారు. ప్రజల సమస్యలే తనకు ప్రధాన ప్రాధాన్యత అని, అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా కొనసాగాలనే దృఢసంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా కళ్యాణోత్సవం

**దేవనకొండ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల ఫారెస్టు నందు కొలువుదీరిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం శనివారం రాష్ట్ర వాల్మీకి ఛైర్మన్ బొజ్జమ్మ, రామచంద్ర నాయుడు దంపతులు అంగరంగ వైభవంగా జరిపించారు. దేవదాయశాఖ అధికారి వీరయ్య ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బొజ్జమ్మ దంపతులు మాట్లాడుతూ మా వంశపారంగా ప్రతి యేడాది స్వామి వారికి కళ్యాణోత్సవం జరిపించడం జరుగుతుందని తెలిపారు. స్వామి వారి ఉత్సవాలలో భాగంగా నేడు ఆదివారం సాయంత్రం 4గంటలకు స్వామి వారి రథోత్సవ కార్యక్రమం ప్రజలు, భక్తాదుల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు ఆయా ప్రాంతాల నుండి భక్తాదులు అధిక సంఖ్యలో హాజరవుతారని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక సిఐ వేణుగోపాల్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.


కళ్యాణోత్సవం జరిపిస్తున్న బొజ్జమ్మ దంపతులు

## ఐజయ్య దంపతులకు ఘన వీడ్కోలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కాల్వబుగ్గ ద్వారా నర్సరీలో నర్సరీ టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఐజయ్య దంపతులకు శనివారం ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ ఏపిడి పద్మావతమ్మ, మండల అభివృద్ధి అధికారి నాగ అనసూయ, డిప్యూటీ ఎంపిడిఓ, సివిల్‌ఆర్‌సి కోర్సు డైరెక్టర్లు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగంలో పదవి విరమణ సహజమని, సేవా కాలంలో ఐజయ్య చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణతో పాటు క్లస్టర్ పరిధిలోని మండలాలు, గ్రామాలకు ప్లాంటేషన్ కార్యక్రమాల కోసం మొక్కలను సకాలంలో అందచేయడంలో ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. అనంతరం శాలువా, పూలమాలతో ఐజయ్య దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పదవి విరమణ పొందిన దంపతులను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

## జర్నలిస్ట్ శ్రీనివాసులుకు పరామర్శ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణ ప్రజాశక్తి సీనియర్ రిపోర్టర్, అక్రిడేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు గుండె సంబంధిత సమస్యతో ఇండస్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాసుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఈ కష్ట సమయంలో అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దేశం సుధాకర్‌రెడ్డి, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్ పాల్గొన్నారు.


శ్రీనివాసులును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

## ఘనంగా భీష్మ ఏకాదశి పూజలు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శింగరాజుపల్లె గ్రామంలో శ్రీ సద్గురు నారాయణస్వామి ఆశ్రమంలో శనివారం భీష్మ ఏకాదశి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాధి వద్ద భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆశ్రమంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి ఈ అన్నదానంలో పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రశాంతంగా జీవించాలి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లోని ప్రజలు గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండి పల్లె ప్రజలు ప్రశాంతంగా జీవించాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ తెలిపారు. శనివారం మండలంలోని జానాలగూడెంలో అన్ని శాఖల అధికారులతో పాటు గ్రామ ప్రజలతో కలిసి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 రోజుల క్రితం ఈ జానాలగూడెంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిందని తెలిపారు. అందులో 9 మందిపై కేసులు నమోదయ్యాయని అన్నారు. అందుకోసం ఇరువర్గాలకు సంబంధించిన ప్రజలు అల్లర్లు జరగకుండా కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. అలాకాకుండా ఏదైనా అల్లర్లకు పాల్పడినట్లు అయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లు అయితే అందరు కలిసి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఇక నుంచి ఏవైనా అల్లర్లు సృష్టించినట్లు అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ సురేష్ కుమార్‌రెడ్డి, ఆర్డీఓ నాగజ్యోతి, తహశీల్దార్ ఉమారాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్పీ రామాంజి నాయక్

## భారతీయ జ్ఞాన వ్యవస్థ పరీక్షకు విశేష స్పందన

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** భారతీయ జ్ఞాన వ్యవస్థ పరీక్షకు విశేష స్పందన లభించింది. పరీక్ష నిర్వహించిన మొదటి కళాశాలగా రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రత్యేక గుర్తింపు పొందింది. నంద్యాలలోని రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో పరీక్షకు 574మంది విద్యార్థులు హాజరయ్యారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పరీక్ష విజయవంతానికి కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. మొదటిసారి పరీక్ష నిర్వహించినందుకు సంతోషంగా ఉందన్నారు. అకాడమిక్ డీన్ ప్రగతి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా భారతీయ సంస్కృతి మరియు వారసత్వాన్ని పునరుద్ధరించేందుకు పరీక్షను నిర్వహించామన్నారు. పరీక్ష నిర్వహించినందుకు సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకులు శ్రావణికుమారి, మాధవరెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ పరీక్షలు విద్యార్థుల్లో విస్తరించేందుకు ఒక ముఖ్యమైన అడుగన్నారు. ఇందుకు సహకరించిన కళాశాల యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


పరీక్షా పత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

### ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త

## సార్వత్రిక సమ్మె

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తిప్పికొట్టాలని ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ నంద్యాలలో కార్మిక సంఘాల సదస్సు శనివారం నిర్వహించారు. శ్రీ రామకృష్ణా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రఘురామ్మూర్తి అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మునెప్పలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధి పట్ల అపోహ తొలగించాలి

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కుష్టి వ్యాధిపై అపోహ తొలగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి కెఎంసి వైస్ ప్రిన్సిపల్ డా. సింధియా శుభప్రద అన్నారు. ప్రపంచ యాంటీ లెప్రసీ డే పురస్కరించుకుని శనివారం కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో మూడురోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా బుధవార పేటలోని పేదవాడలో స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టి వ్యాధిని ప్రాథమిక దశలను గుర్తిస్తే పూర్తిగా న్యాయం చేయగలిగే వ్యాధి అని తెలిపారు. ఈ వ్యాధి పట్ల సమాజంలో ప్రజలు వివక్ష, అపోహ తొలగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. 2026 థీమ్‌గా కుష్టివ్యాధి కచ్చితంగా నయం చేయగలిగేదని ఈ వ్యాధిపై ఉన్న అపోహ, వివక్షను తగ్గిస్తే సగం నయం చేయవచ్చన్నారు. మిగతాది చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ అరుణ, రేణుక, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పుష్పలత, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, ప్రసన్న, రాణి, స్వర్ణ కుమారి, రాధా, నాగరాజు, వైష్ణవి, రవి నాయక్, లెక్చరర్ సురేష్, ఎస్ఆర్ డా. యాస్మిన్, బ్రాయన్ ఆడ్ రియల్ ఆరోగ్య సిబ్బంది షణ్ముఖుడు, సాయిరాం, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డా. సింధియా శుభప్రద

# ప్రజలకు మరింత చేరువయ్యేలా రేషన్ వ్యవస్థ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నియోజకవర్గం గోస్పాడులో పరదేశి బాలన్నకు మంజూరైన రేషన్ షాపును టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పేదలకు నిత్యావసర సరుకులు సకాలంలో, పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజలకు సేవలను మరింత చేరువ చేసే దిశగా ఈ రేషన్ దుకాణం ఉపయోగపడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ అందజేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రేషన్ వాహనాల పేరుతో ప్రజలకు రేషన్‌ను దూరం చేస్తే ప్రస్తుతం షాపులను ఎల్లవేళలా తెరిచి ఉండటం వల్ల వారికి అనుకూలమైన సమయంలో సరుకులు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల ఇన్‌చార్జ్ కాటంరెడ్డి తులసి రెడ్డి, శీలం భాస్కర్ రెడ్డి, కృష్ణాపురం బాలీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోస్పాడు బిసి నాయకులు ఫరూక్ హుస్సేన్, డీలర్ అన్నపురెడ్డి విజయ్, 10వ క్లస్టర్ మనోజ్, పండ్లాపురం చిన్న హుస్సేనయ్య, జిల్లెల్ల సదాశివారెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, పసురుపాడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.


రేషన్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎన్ఎండి ఫయాజ్

### ముఖ్యమంత్రిపై అసభ్య వ్యాఖ్యలు

# ప్రజాస్వామ్యానికి అవమానం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉద్దేశించి చేసిన అసభ్య వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి అవమానమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమైనవే అయినా అంబటి రాంబాబు వాడిన భాష హద్దులు దాటిందన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో పని చేసిన వ్యక్తి ఇలాంటి సంస్కార హీన పదజాలం ఉపయోగించడం దురదృష్టకరమన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం రాజకీయ విమర్శ కాదని, వ్యక్తిగత దూషణతో కూడినవని విమర్శించారు. ముఖ్యమంత్రి అనే పదవి రాష్ట్ర ప్రజలందరికీ ప్రతినిధిగా ఉంటుందని గుర్తు చేశారు. అటువంటి పదవిపై అసభ్య వ్యాఖ్యలు చేయడం వ్యవస్థల పట్ల అవమానమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.


టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. కర్నూలు పిసిఆర్‌లో పనిచేస్తున్న ఎస్ఐ ఎ రామకృష్ణ శనివారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఎస్ఐ రామకృష్ణను శాలువా, పూలమాలతో జిల్లా ఎస్పీ సత్కరించి జ్ఞాపికను అందచే శారు. పదవి విరమణ పొందిన వారు కుటుంబాలతో సంతోషంగా గడపాలని, ఏమైనా సమస్యలుంటే నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, ఆర్ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి విరమణ పొందిన ఎస్ఐ రామకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


రామకృష్ణ దంపతులను సత్కరించిన ఎస్పీ

# ఉజ్వల పథకంతో నిరుపేదల ఇళ్లల్లో వెలుగులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఉస్మానియా కాలేజీ సమీపంలోని నవాజ్ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ ఆద్వర్యంలో నిరుపేద మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద 720 గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పథకాన్ని పేద ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథం ద్వారా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్, పొయ్యి, రెగ్యులేటర్, పైపును పూర్తిగా ఉచితంగా అందచేసినట్లు వివరించారు. ఈ పథకానికి అర్హులైన మహిళలు తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు అందచేసి కనెక్షన్ పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమలలో నవాజ్ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం, ఎస్ఎండి షానవాజ్, శఫత్, కౌనుష్య రాఘువులు, నవీన్ రెడ్డి, నాగరాజు, ప్రసాద్, రాఘువేంద్ర, ఉమర్ అబ్దుల్, సంతోష్, సుఫియాన్, సాద్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులతో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు

# తైక్వాండో విద్యార్థులకు షూ పంపిణీ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ పాఠశాలలో తైక్వాండో సాధన చేస్తున్న క్రీడాకారులకు శనివారం పాఠశాల ఆవరణలో షూ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొన్నేళ్లుగా తైక్వాండో సాధన చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తుండడం తో టౌన్ మోడల్ పాఠశాలలో సాధన చేస్తున్న విద్యార్థులకు సెపక్‌తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ జి శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, నరసింహులు, నాగమణి బాయిలు షూ పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో కర్నూలు జిల్లాకు జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు తీసుకురావాలని జి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ సతీష్ కుమార్, గాయత్రీలు పాల్గొన్నారు.


విద్యార్థులతో సెపక్‌తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ జి శ్రీనివాసులు తదితరులు

# సుగుణమ్మ సేవలు అభినందనీయం

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** ఏపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఈసి సభ్యురాలు ఎంఎన్‌ఓగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందుతున్న ఎస్ సుగుణమ్మ సేవలు చిరస్మరణీయమని ఆ శాఖ అధ్యక్షులు ఎన్ బాలు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38సం॥ల విధి నిర్వహణలో ఎలాంటి మచ్చ లేకుండా సేవలందించి పదవి విరమణ పొందడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్ సుగుణమ్మను ఘనంగా సత్కరించారు. యూనియన్ బలోపేతానికి ఆమె అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఖాజామొద్దీన్, శాఖ ట్రెజరర్ సురేష్, వైద్య ఉద్యోగులు, యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.


సుగుణమ్మను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

ఫోటో: 31ఏడిఎన్ రూరల్-1, బాధితులను పరామర్శిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షురాలు

# బాణసంచ పేలుడులో ఇద్దరికి తీవ్ర గాయాలు

**ఆదోని రూరల్/ ఆస్పరి, మేజర్ న్యూస్:** ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలం అట్టేకల్లు గ్రామంలో ఆస్పరి తాత ఉరుసు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బాణసంచ పేలుడు ( ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు తగిలాయి. ప్రమాదంలో గాయపడిన వారని స్థానికులు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఈ విషయం తెలిసిన జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ బాధితులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు.


బాధితులను పరామర్శిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ

# రెవెన్యూ క్లినిక్, సేవా కౌంటర్ల ప్రారంభం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రజల రెవెన్యూ సమస్యలను వేగవంతంగా, సులభంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన రెవెన్యూ క్లినిక్, సేవా కౌంటర్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి శనివారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కౌంటర్ల ప్రారంభ కార్యక్రమంలో జేసీ కార్తీక్, డీఆర్వో రామునాయక్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో నూతన షెడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు కనీస వసతులు కల్పించడం జిల్లా పరిపాలన బాధ్యత అని పేర్కొన్నారు. ఈనూతన కౌంటర్ల ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ మరింత సరళంగా పారదర్శకంగా మారుతుందన్నారు. దివ్యాంగులు, పింఛన్ సమస్యల సహాయ కేంద్రం, రెవెన్యూ క్లినిక్, రెవెన్యూ అర్జీల నమోదు, పరిష్కార కేంద్రాలు, ఇతర అర్జీల నమోదు కేంద్రం, విశ్రాంతి, వేచి ఉండే స్థలం అన్నదాన షెడ్‌లను ఏర్పాటు చేశారు.


రెవెన్యూ క్లినిక్‌లను ప్రారంభిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

# డాక్టర్ రామచంద్రారెడ్డికి ఐడీఏ జాతీయ పురస్కారం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలుకు చెందిన ప్రముఖ సీనియర్ దంతవైద్యులు, వెంకటసాయి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల అధినేత డా. రాయపు రామచంద్రారెడ్డి ప్రతిష్టాత్మక ఐడీఏ (ఇండియన్ డెంటల్ అసోసియేషన్) జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. 2025సంవత్సరానికి గాను ఐడీఏ రాయలసీమ బ్రాంచ్ కార్యదర్శిగా ఆయన అందించిన అసాధారణ సేవలను గుర్తిస్తూ అసోసియేషన్ ఈ అవార్డును ప్రకటించింది. వచ్చే నెల ఫిబ్రవరి 7న కర్ణాటకలోని మంగళూరులో జరగనున్న 76వ ఐడీఏ జాతీయ దంత వైద్య సదస్సులో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. డా. రామచంద్రారెడ్డి తన పదవీ కాలంలో సామాజిక ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. అవగాహన సదస్సులు, ఓరల్ క్యాన్సర్ డే సందర్భంగా వ్యాధి నివారణపై అవగాహన కల్పించడంతో పాటు కర్నూలు, మంత్రాలయం, నంద్యాల ప్రాంతాల్లో అనేక ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి జాతీయ అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ విజయానికి సహకరించిన ఐడీఏ ఆఫీస్ బేరర్లకు, తోటి సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రారెడ్డికి జాతీయ స్థాయి గుర్తింపు లభించడంతో డా. వై మురళీధర్ రెడ్డి, డా. నరేష్, డా. నాగలక్ష్మి రెడ్డి, డా. సతీష్, డా. దత్తసాయి, డా. సునీల్ కుమార్ రెడ్డి, డా. కిషోర్, డా. మజర్, డా. నౌషాద్‌లు హర్షం వ్యక్తం చేశారు.


డాక్టర రామచంద్రారెడ్డి

# తిరుపతి లడ్డూపై అసత్య ప్రచారం తగదు

**వెలుగోడు, మేజర్ న్యూస్** : స్థానిక పట్టణంలోని వెంకటేశ్వ ర స్వామి ఆలయంలో శ్రీశైల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు శిల్పా చక్రపాణి ఆదేశాల మేరకు నియోజక వర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, నియోజక వర్గ నాయకు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడు తూ తిరుమల లడ్డూపై అసత్య ప్రచారాలు చేస్తున్న కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు. ఆలయ మెట్లు కడిగి శుభ్రం చేశారు.


వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

# రమేష్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తుగ్గలి మండలం బొందిమడుగులకు చెందిన ఎమ్మార్పీస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ చైర్మన్ బజారన్న డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం బొందిమడుగులలో రమేష్ వాకింగ్ చేస్తుండగా దుండగులు వెనుక నుండి ట్రాక్టర్‌తో ఢీకొట్టి కిందపడ్డ రమేష్‌ను రాడ్లు, కత్తులతో దాడి చేశారని, తీవ్రంగా గాయపడిన రమేష్‌ను బంధువులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు. శనివారం ఉదయం కోలుకోలేక అతను మరణించాడని తెలిపారు. రమేష్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బతుకన్న డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, ఎస్‌సి సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు లాజరస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బజారన్న

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలి

**కర్నూలు జడ్పీ, మేజర్‌న్యూస్ :** డ్రైవర్లు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండి, ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకో వాలని జిల్లా మెడికల్, హెల్త్ ఆఫీసర్ యల్ భాస్కర్, ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్, జిల్లా ప్రాంతీయ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కర్నూలు-2 డిపో గ్యారేజీలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు ముగిశాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన డా.యల్ భాస్కర్, ఎఐ మన్సూరుద్దీన్, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం ప్రమా ద రహిత సర్వీసు కలిగిన డ్రైవర్లకు ప్రశంసపత్రాలు, నగదు బహుమతిని ఆర్ఎం అందచేశారు. ఈ సమావేశంలో కర్నూలు 1, 2 డిపోల మేనేజర్‌లు సుధారాణి, నాగాభూపాల్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజరు దీప్తి సుజన, డిపోల డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


డ్రైవర్లకు ప్రశంసపత్రాలు, నగదు అందచేస్తున్న అధికారులు

# ఆర్టీసీ ప్రమాద రహిత డ్రైవర్లకు అవార్డు ప్రధానోత్సవం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ఏపీ ఆర్టీసీ నంద్యాల డిపోలో జిల్లా, డిపో స్థాయిలో ఎన్నికైన ప్రమాద రహిత డ్రైవర్లకు జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి రజియా సుల్తానా అవార్డు ప్రధానోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక అధికారి శంకర్ ప్రసాద్, ట్రాఫిక్ సీఐ చాంద్‌బాషా పాల్గొనడం జరిగింది. రజియా సుల్తానా మాట్లాడుతూ జిల్లా లెవెల్‌లో ముగ్గురు ఎన్నిక కాగా, జిల్లాలోని 7 డిపోలకు గాను డిపోకు ముగ్గురు చొప్పున 21మంది డ్రైవర్లు ఎన్నిక చేయగా, మొత్తం 24మంది డ్రైవర్లుగా అవార్డులు అందుకోవడం జరిగింద న్నారు. క్రాంతినగర్ మోడల్ పాఠశాలకు సంబంధించి నిర్వహించిన రాత పరీక్షల్లో పా ల్గొన్న ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


డ్రైవర్లకు అవార్డు ప్రధానోత్సవం చేసిన దృశ్యం

## కాంగ్రెస్ ఓబిసి విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా మల్లికార్జున యాదవ్



మల్లికార్జున యాదవ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి విభాగం జనరల్ సెక్రటరీగా కర్నూలుకు చెందిన మల్లికార్జున యాదవ్‌ను నియమిస్తూ ఓబిసి సెల్ చైర్మన్ సొంటి నాగరాజు శనివారం అధికారికంగా ప్రకటించారు. మల్లికార్జున యాదవ్‌కు కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయి పదవి రావడంతో కర్నూలు, ఆదోనికి చెందిన రాజకీయ నాయకులు, సామాజిక వర్గ నేతలు అభినందించారు. ఈ సందర్భంగా మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ ఓబిసి విభాగాల అభివృద్ధికి బాధ్యతాయుతమైన పోరాటం చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఓబిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పోరాటాలకు సిద్ధంగా ఉందన్నారు.

## నేడు శ్రీశైలం గిరి ప్రదక్షిణ



శ్రీశైలం గిరి ప్రదక్షిణ(ఫైల్ ఫోటో)

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మాఘమాస పౌర్ణమి పురస్కరించుకుని శ్రీశైల గిరి ప్రదక్షిణ కార్యక్రమం దేవస్థానం సాంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు.నేటి సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహా మంగళ హారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది.ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది.అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషా సురమర్ధిని,రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్ర వనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. ఇల కైలాసంగా ప్రసిద్ధమైన శ్రీశైల మహాక్షేత్రములో గిరిప్రదక్షిణ చేయడం ఎంతో ఫలప్రదం.కావున యాత్రికులు,స్థానికులు ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమములో పాల్గొనవలసినదిగా దేవస్థానం అధికారులు కోరారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు....

## పటిష్ట చర్యలు తీసుకోవాలి

◆ మంత్రి ఫరూక్



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న మంత్రి, కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వాహన దారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ అన్నారు. అధిక లోడింగ్ చేయడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని, డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శనివారం పట్టణంలోని విజయ పాల డెయిరీ సమీపంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వాహనాల సంఖ్య పెరగడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని అందువల్ల ప్రతి ఒక్కరు నియమ నిబంధ నలు ఖచ్చితంగా పాటిస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, అండర్‌పాస్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. నూనెపల్లె బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువ గా ఉందని, అక్కడ బస్సులు నిలుపుదల కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదం జరిగిన తరువాత బాధపడడం కన్నా ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రాత్రి వేళల్లో డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనాలు ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదన్నారు. ప్రతి డ్రైవర్ తమ కుటుంబం గుర్తు చేసుకుంటూ డ్రైవింగ్ చేయాలన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని ప్రస్తావిస్తూ రోడ్డు ప్రమాదంలో తన తల్లిదండ్రులను కోల్పోయిన బాధ తనకు ఇప్పటికి వెంటాడుతుందని తెలిపారు. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు శాశ్వతంగా నష్టపోతాయని అటువంటి విషాదాలు మరెవరికి ఎదురు కాకుండా ఉండాలనే హెచ్చరికలు చేస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీఓ శివారెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ మదన్‌మోహన్, చాఇరేవుల టోల్‌ప్లాజా అధికారులు, లారీ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

### శ్రీవారి లడ్డూ ప్రసాదంలో

## జంతువుల కొవ్వు లేదని తేల్చిన సిట్

◆ సీఎం, డిప్యూటీ సీఎంలు క్షమాపణలు చెప్పాలి

◆ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా



గుడిపాటిగడ్డ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సాక్షాత్తు కలియుగ దైవం అయిన శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వులు కలిపారని, అపవిత్రం అయిందని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దుష్ప్రచారానికి తెరతీశారని, శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే ప్రతిష్టను దిగజార్చిన వీరు క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని గుడిపాటిగడ్డ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వరస్వావి వారిని అడ్డుగా పెట్టుకుని దుష్ట రాజకీయాలు చేస్తున్న సీఎం , పవన్‌కల్యాణ్ పచ్చ పార్టీ నాయకులకు పాపభీతి లేదన్నారు. పచ్చముఠా చేసిన ఈ దుర్మార్గమైన చర్యలను హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన సీఎం, పవన్ కల్యాణ్‌లు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు లేదని సిట్ తేల్చిచెప్పడంతో ఇదంతా సీఎం చేసిన కుట్ర అని తేటతెల్లం అయిందన్నారు. చంద్రబాబు గెలుపు కోసం అనేక అబద్దాలను చెబుతూ వెన్నుపోటు పొడవడానికి ముందుంటారని విమర్శించారు. కల్తీ జరిగిందన్న ఆరోపణలపై వైవీ సుబ్బారెడ్డి సుప్రీం కోర్టుకు వెళ్లి సీబీఐ విచారణ చేయించాలని కోరడం జరిగిందన్నారు. సిట్ రిగిన విచారణలో క్లీన్ చీట్ ఇచ్చారని తెలిపారు.

### వైసీపీ నేత అంబటి రాంబాబు వాఖ్యలపై

## మండిపడ్డ మంత్రి బి.సి



**బనగానపల్లె, మేజర్‌న్యూస్:** వైసీపీ నేతల మాట తీరు ప్రవర్తన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజా స్వామ్యంలో వ్యక్తిగత దూషనలకు అసభ్య పదజాలానికి లోటు లేదని, సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకుడు భూతుల దాడికి దిగుతున్నారన్నారు. కల్తీ నెయ్యి కేసులో అడ్డంగా దొరికినా వైసీపీ డైవర్షన్ రాజకీయాలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం సహనాన్ని తక్కువ అంచనా వేయవద్దని, ఇదే తీరు కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారంలో ఉండగా భూతులతో రెచ్చిపోతే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసి కుర్చీలో కూర్చొబెట్టారని, ఆ విషయం మర్చిపోవద్దని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు దిరగబడితే రాష్ట్రంలో వైసీపీ నేతలు తిరగలేరని హెచ్చరించారు.

## మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.37.47లక్షలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను ఆలయ ఇవో శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణతో లెక్కింపు నిర్వహించారు. శనివారం ఆలయంలోని అభిషేక మండపంలో నిర్వహించే ఈ లెక్కింపులో ఉభయదేవాయాలలో హుండీల ద్వారా రూ.36,97,920లు రాగా గోసంరక్షణ ద్వారా రూ.16695, అన్నదానం హుండీ ద్వారా రూ.32511లు కలిగి మొత్తంగా రూ,37,47,126లు వచ్చిందన్నారు. అలాగే విదేశీ కరెన్సీ యుఎస్ఎ 1డాలర్ 1, 5డాలర్లు 2, బూటన్ 20 వచ్చాయన్నారు. ఈ మొత్తం 36 రోజుల్లో సమకూరిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇవో మోహన్, ఎఇవో మధు, ఆలయ సిబ్బంది, పలు సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరుకు చంద్రబాబు రాక

◆ పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్న సీఎం



హెలిప్యాడ్, సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, జేసీ తదితరులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు సంబందించిన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మిగనూరుకు రానున్నారు. ఫిబ్రవరి 3వ తేదీ లేదా 8వ తేదీకి పర్యటన ఖరారు కావచ్చు అని ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరూర్ తెలిపారు. శనివారం వారు కలిసి ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామం వద్ద హెలిప్యాడ్, బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు. సీఎంఓ కార్యాలయం నుండి తేదీపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

◆ జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి పి విజయ



మాట్లాడుతున్న మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి విజయ

**కర్నూలు వైద్య, మేజర్‌న్యూస్ :** జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి పి విజయ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాలియా వివాహ ముక్త్ భారత్ వంద రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం ఖాజీలకు వన్ టౌన్ మసీదులో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్య నేరమన్నారు. చట్ట నిబంధనలను విస్మరించి బాల్య వివాహం జరిపితే అమ్మాయిని బాల సదంలో ఉంచి 18ఏళ్లు నిండిన తర్వాతనే తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట విరుద్ధంగా నిర్వహించిన ఇటువంటి వివాహానికి మద్దతు పలికిన తల్లిదండ్రులు, పెళ్లి చూపులకు తీసుకొచ్చిన మధ్యవర్తితో మొదలుకొని పెళ్లి చేసిన ఖాజీలకు, ఫంక్షన్ హాల్ ఓనర్లకు, పెళ్లి కార్డులు ముద్రించిన ప్రచురణకర్తలకు, పెళ్లికి వచ్చిన అతిథులు, చట్టప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయికి 21ఏళ్లు కాకముందే వివాహం జరిపిస్తే రూ.1లక్ష జరిమాన, జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ విజయ కుమారి, వి జోష్ణ, ప్రియాంక,కేస్ వర్కర్స్ వన్ స్టాప్ సెంటర్ పిఎఫ్ఓ జి శ్రీనివాసులు, సయ్యద్ సలీం, గౌస్, ఆల్ ఇండియా ఖాజీస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.